మినీ కథ

# మగవాడి మనసు

## సి. వి. ప్రభ

చెవి దగ్గర రేడియో పెట్టుకుని క్రికెట్ కామెంటరీ వింటూ, హడావిడిగా ఇంట్లోకి ప్రవేశించేడు రవికుమార్. అప్పటిదాకా స్నేహితులతో బాతాఖానీ వేసివచ్చాడేమో భోజనం వేళ దాటిపోయింది కూడా .. .. ఆత్మారాముడు అదేపనిగా ఘోషిస్తున్నాడు.

రజని దేవుడిదగ్గర దీపం వెలిగిస్తోంది— బూట్లకాళ్ళతో వచ్చిన అన్నను చూసి, "ఏయ్ .... ఏయ్... ఏమిటిది .... ముందు బయటికినడు కళ్ళు పోతాయి" అని కంగారెత్తేలా కేకలు పెట్టేసింది.

దేవుడి గదిలో నుంచీ అప్రయత్నంగానే ఒక అడుగు వెనక్కి వేసి,

"నాన్సెన్స్....దేవుడూలేడు, దయ్యమూలేదు... కన్పించిన పటానికల్లా దేవుడంటూ మొక్కుతూ లేకపోతే మీ ఆడవాళ్ళకు వేరేపని లేదు ...నాకెందుకుగ్గానీ ఆకలి మండిపోతుంది....అమ్మఏదీ ?"

"ఇప్పటికి అమ్మా, ఇల్లూ గుర్తుకు వచ్చేయా నాయనా నీకు ? అమ్మ ఇప్పుడే పడుకుందిగానీ పద, నేను అన్నంపెడతా"

సుష్టుగా భోజనం కానిచ్చి, మళ్ళీ ఎక్కడకో తయారవుతున్న రవిని, "మళ్ళీ ఎక్కడికి అన్నయ్యా ఇంత ఎండలో ?" అని అడిగింది రజని.

"ఛ....ఎప్పుడూ వెధవ ఆరాలు... ఎక్కడికైతే నీకెందుకు....సెలవులేగా. .. కాసేపు ఫ్రెండ్స్‌తో గడిపితే నీకు సంజాయిషీలు చెప్పాలా ?"

"అదికాదురా అన్నయ్యా ! నాకూ కూడా బోర్ కొడుతోంది.. అందుకని..." గోముగా స్వరం మార్చి పలుతున్న చెల్లెల్ని కనుబొమ్మలు ముడివేసి చూసేడు రవికుమార్.

"అందుకని అందుకని నన్నేం చెయ్యమన్నావు ? నీ ఎదురుగా నిలబడి డాన్స్ చెయ్యమంటావా ?"

"ఎప్పుడూ అలా కసురుకుంటావేమిట్రా అన్నయ్యా బోర్‌గా ఉంది. . ఇంట్లో ఒక్కదానికీ ఏం తోచడ లేదు. ..ఈ మధ్య ఇందిరా పార్కు ఎదురుగా కొత్తగా కట్టేరట ... రామకృష్ణమఠం — చాలా బాగుందట.... చూ
వెళదాం రా నే

"ఆహా ఏం" గొప్ప కోరిక వ నాతల్లీ ? ఏమీ తోచకపోతే నవలో చదువుకో లేకపోతే నీ ఫ్రెం సినిమాకు పో సుదర్శనలో క్రొత్త సినిమా వచ్చింది కూడా."

రజని ముఖం చిన్నబోయింది.

"నిన్నెవడూ సలహాలు ఇవ్వమన్లేదు గానీ వెళ్ళు." అంది కోపంగా. .

అసలు ఎప్పుడడిగినా ఇంతే ...చక్కగా అన్నయ్యవు వున్నావని ఎక్కడికైనా తీసికెళ్ళమని అడిగితే అంత విసుగు ఎందుకూ?"

"ఎందుకా? నిన్ను నేను బయటకు తీసికెళ్ళానంటే అక్కడ నా డ్యూటి ఏమిటో తెలుసా? బాడీగార్డు పని! రకరకాల రోగ్స్ అందరితో—సినిమాలో హీరోలా—నేను స్టంటు చేయాల్సి వస్తుంది. నామాట విని, బుద్ధిగా ఇంట్లో కూర్చుని పుస్తకాలు చదువుకో....ఆ ఇందిరాపార్కు దగ్గర అమ్మాయిల్ని చూడటానికే కాపు వేస్తారు గాలి వెధవలు. ఇప్పుడు అది చూడకపోతే కొం




పలు మునిగిపోవుగాని." అనేసి గబగబా బయటకు వెళ్ళిపోయాడు రవికుమార్.

ం ం ం ం

మరునాడు నాన్నగారి ఫామిలీ ఫ్రెండ్ వాసుదేవరావుగారి ఇంటికి పనిమీద నాన్న పంపిస్తే వెళ్ళేడు రవికుమార్.

"మా డాడీ లేరండీ...బయటకువెళ్ళేరు ఆయన కోసమే నేను చూస్తున్నా" అంది లాయరు వాసుదేవరావుగారి అమ్మాయి బయటకువచ్చి.

ఆమె చేతిలో చిన్న పూలబుట్ట ... అందులో కొబ్బరికాయ....పూలు....పళ్ళు! రవి ఆమె వైపు చూసేడు.

జరిపువ్వులున్న నీలం రంగు పట్టుచీర కట్టుకుని....చెవులకు జుంకాలతో....అందమైన ముస్తాబులో మెరిసి పోతోంది ఆ అమ్మాయి.

"గుడికి వెళ్తున్నారా?" అడిగేడు అప్రయత్నంగా.

"అవునండీ....ఏం మీరు వస్తారా?"

తత్తరపడ్డాడు రవి.

ఎదురుచూడని ఆహ్వానం . .అందమైన అమ్మాయితో చల్లని సాయంత్రం వేళ.... షికారుగా నడుచుకుంటూ.. .

"ఏమిటి ఆలోచిస్తున్నారు? నాన్నగారు వస్తారేమో అని చూస్తున్నానండీ .. ఇవ్వాళ నా పుట్టిన రోజు ...కాని ఒక్క-దాన్ని వెళ్ళాలంటే ..."

ఆ అమ్మాయి మాట పూర్తి కాకముందే, "నేను వస్తాను....పదండి." అన్నాడు.

"అరె....అన్నట్టు మీరు దేవుడ్ని నమ్మరని గుర్తు....మరి గుడికి...." అంతలో అంది ఆ అమ్మాయి సందేహంగా.

పర్లేదు....పర్లేదు....పదండి....మీకు తోడుగా వస్తున్నానని అనుకోండి."

అతనికేంతో హాయిగా వుంది....గొప్పగా, థ్రిల్లింగ్‌గా ఉంది. ఒక అమ్మాయి....అందునా అందమైన ఆడపిల్ల తనని అడిగి.... తోడు తీసికెళ్తున్నందుకు!

ఆ రాత్రి పదిగంటలయేక....

రజని తల్లితో అంటోంది—

"అమ్మా! నీ కొడుకు మొన్న నన్ను బయటికి తీసికెళ్ళరా అంటే వెయ్యి శ్రీరంగనీతులు వల్లించేడు....మరి ఇవ్వాళ ఈ నాస్తికులుంగారు గుళ్ళో రాళ్ళని పూజించడానికి వెళ్ళాడో....రత్నంలాంటి అమ్మాయిని ఆరాధించడానికి వెళ్ళేడో అడుగు!"

క్రీగంట అన్న పడుకున్న మంచవైపు చూసింది నవ్వుదాచుకుంటూ.

'అమ్మరాక్షసీ ...నువ్వెప్పుడు చూసేవే?' తిట్టుకుంటూ, దుప్పటి ముసుగు ఇంకాస్త పైకి లాక్కొని గురక పెట్టటం ప్రారంభించేడు రవికుమార్. విననట్టుగా! ★